| శ్రావణ మాసపు రాశీ ఫలితాలు (జూలై 21 - ఆగస్ట్ 22, 2020) - చేయవలసిన పరిష్కారాలు |
|---|
| **1. మేష రాశి**<br>**(అశ్విని 1,2 ,3,4; భరణి 1,2,3,4 ; కృత్తిక 1 వ పాదం)**<br><br>**జూలై:** కార్య క్రమములో ఆటంకములు తొలగి పోతాయి. ఆర్థిక స్థితి బాగా మెరుగు పడుటకు శ్రీ మహా లక్ష్మీ దేవి పూజ చేసుకోవాలి. ప్రశాంతత లభిస్తుంది. మేష రాశి వారు శ్రీ శ్రావణ మహా లక్ష్మీ దేవి పూజ 4 శుక్రవారాలు చేసుకోవాలి. మేష రాశి వారికి 14 ధనం వచ్చిన 11 ఖర్చు ఉన్నది.<br><br>**ఆగస్ట్:** రుద్రాభిషేకం వలన, ఎన్నో ఎదుర్కోవలసినా, తప్పించుకుంటారు. సమయం బాగా అనుకూలించేందుకు శ్రావణ మాసం మొత్తం శుక్ర వారాలు శ్రీ మహా లక్ష్మిని కోలుచుకోండి. మీ పేరుపై యజ్ఞ్యం; అభిషేకం; పూజ చేసుకోవటం వలన నష్టాలు తప్పించుకొంటారు. ఆదాయం బాగుంటుంది. ఈ క్రింది మంత్రం ప్రతి రోజు 108 సార్లు జపించండి.<br><br>**మంత్రం: "ఓం శ్రీం మహా లక్ష్మీ నమః"** |
| **2. వృషభ రాశి**<br>**(కృత్తిక 2,3,4 ; రోహిణి 1,2,3,4 ; మృగశిర 1,2 పాదాలు)**<br><br>**జూలై:** ధనం వచ్చినది వచ్చినట్టు ఖర్చు అవుతుంది. అందరిలో మీరు ముందుండి పనులు చేస్తుంటారు. ధన ప్రాప్తి ఉన్నది. ఉత్సాహంతో, అభివృద్ధిలో బాటలు వేసి చాలా ఉన్నతికి వెళ్తారు.<br>**ఆగస్ట్:** ధనం వస్తుంది. పనులు పూర్తి చేస్తారు. మీడియేటర్స్ తో కొన్ని పనులలో ఇబ్బందులున్నవి. ఆలస్యం ఉన్నది.కోపం తగ్గించుకునేందుకు "ఓం నమః శివాయ " అను మంత్రం జపించండి.<br>ధనం వచ్చినా నిలబడకుండా ఖర్చ యి పోతుంది. ధనం నిలబడాలి అంటే శ్రావణ శుక్రవారాలు, మంగళ వారాలు మీరు తప్పక శ్రీ రుద్రాభిషేకాలు , లక్ష్మి పూజ చేసుకోవాలి. ఈ క్రింది మంత్రం ప్రతి రోజు ఉదయం 108 సార్లు 2 నెలలు జపించండి.<br>**మంత్రం: "ఓం నమో నారాయణాయ"** |

## 3. మిధున రాశి

(మృగశిర 3,4 పాదాలు ; ఆరుద్ర 1,2,3,4; పునర్వసు 1,2,3 పాదాలు)

జూలై: గతంలో తరిమి తరిమిన కష్టాలు కరిగి పోతాయి. అసహనం తగ్గించుకోవాలి. మనస్సు బాగా నిగ్రహించాలి. అపుడు,అన్ని వత్తిడులు, లోన్స్ బాధలు తగ్గుతాయి. శ్రీ రుద్రాభిషేకం, మంగళ, శుక్ర వారాలు రాత్రి భోజనం చేయకుండా, పండ్లు, పాలు తీసుకోవాలి.

ఆగస్టు: రుణ బాధలు తీరి ధనం చేతికి రావాలంటే, సోమ, మంగళ, శుక్ర వారాలు శ్రీ మహా లక్ష్మి పూజ, హోమం తప్పక చేయండి. ఆకస్మిక ధన లాభం, కొత్త ఇల్లు ప్రయత్నం జరుగుతుంది. ఆగస్ట్ లో చాలా బాగుంటుంది. మానసికంగా చాలా ఆనందం కలుగుతుంది. ఈ క్రింది మంత్రం ప్రతి రోజు 108 సార్లు జపించండి.

మంత్రం: " ఓం శ్రీం మహా లక్ష్మి నమః"

## 4. కర్కాటక రాశి

(పునర్వసు 4వ పాదం; పుష్యమి 1,2,3,4; ఆశ్లేష 1,2,3,4)

జూలై: గౌర వించేవారు 4గురు అయితే వెనక తిరస్కారంగా మాట్లాడువారుంటారు. ఆదాయానికి మించిన ఖర్చులు ఉంటాయి. ఈ నెలలో ప్రయాణాలలో చాలా జాగ్రత్తగా ఉండాలి.

ఆగస్ట్: నూతన పరిచయాలు మేలు చేస్తాయి. మీ job లో, బిజినెస్ లో New ట్రెండ్ వస్తుంది. ఆశించిన ఫలితాలు సాధిస్తారు. మీ పిల్లల విషయం చాలా శ్రద్ధ వహించాలి. మంచి కార్యాలు జరుగుతాయి. దైవ బలం తగ్గకుండా, దైవ శక్తి కోసం పై 2 నెలలు సోమ, మంగళ, శుక్ర వారాలు, రుద్రాభిషేకాలు, శ్రీ మహా లక్ష్మి పూజ హోమం మీరు చేయండి. చాలా శుభాలు కలుగుతాయి. ఈ మాస మంతా క్రింది మంత్రం ప్రతి రోజు ఉదయం, సాయంత్రం 108 సార్లు జపించండి.

మంత్రం: " ఓం హం హనుమతయే నమః"

## 5. సింహ రాశి

(మఖ 1,2,3,4; పుబ్బ 1,2,3,4; ఉత్తర 1 వ పాదం)

**జూలై:** వ్యయం – 2, ఆదాయం – 14 ఉన్నది. ధనం బాగున్నా, గౌరవించేవారు ఒక్కరైతే, వెటకారాలు, తిరస్కారాలు మాట్లాడేవారు 7 మంది. ఆత్మ బలం కోసం శ్రీ దుర్గా దేవి అష్టోత్తరం రోజు చదవాలి.కోపం రూట్ అవుట్ చేయాలి. వేగంగా అన్ని పనులు జరుగుతాయి.అన్ని పనులు విజయవంతం అగును. పుణ్యక్షేత్రాలు దర్శిస్తారు.

**ఆగస్ట్:** వివాహ ప్రయత్నాలు సఫలం అగును. నూతన పరిచయాలతో కుటుంబంలో కలహాలు కల్గును. తక్కువ శ్రమతో ఎక్కువ లాభం పొందుతారు.వాహనం కొనుక్కుంటారు. గృహ శాంతికి ఇంట్లో, బయట గౌరవం కోసం, తప్పక 40 రోజులు మీ పేరు మీద సంకల్పం చేయించుకుని రుద్రాభిషేకం, శ్రీ మహా లక్ష్మి పూజ తప్పక చేయించుకోండి. ఈ మాస మంతా క్రింది మంత్రం ప్రతి రోజు ఉదయం, సాయంత్రం 108 సార్లు జపించండి.

**మంత్రం: "ఓం దుం దుర్గాయే నమః"**

## 6. కన్యా రాశి

**(ఉత్తర 2,3,4; హస్త 1,2,3,4; చిత్త 1,2 పాదాలు)**

**జూలై:** ఆదాయం 2 ఉండగా ఖర్చులు, ఏ మాత్రం అదుపు లేకుండా 11% ఉన్నందున, గ్రహగతుల ననుసరించి, బాగా వత్తిడి తో ఈ సం|| అంతా సాగుతున్నది. ఎన్ని ఆటంకాలున్నా, ఈ జూలైలో అన్ని పనులు స్వశక్తితో పూర్తి చేస్తారు.మీ పేరు పైన జప హోమాదులు, జరిగితే, మీకు చాలా మంచి ఫలితాలుంటాయి.చాలా మార్పులు వస్తాయి. వ్యాపారంలో జాగ్రత్తగా ఉండండి.

**ఆగస్ట్:** చాలా శరీర శ్రమ అధికాధికంగా ఉంటుంది. శిరో వేదన ఎక్కువగా ఉంటుంది. వ్యాపారంలో విజయం సాధిస్తారు. చేయు పనిలో పురస్కారాలు పొందుతారు. గతంలో నిలిచి పోయిన బాకీలు, వసూలగుటకు, ప్రతి నిత్యం, శివ పంచాక్షరి జపం 108సార్లు చేయాలి.ప్రతి మంగళ, సోమ, శుక్ర వారాలు, శ్రావణ మాస శ్రీ మహా లక్ష్మి పూజ, హోమం చేసుకున్న, ఇపుడు గౌరవించేవారు 4 అయితే, తిరస్కరించేవారు 7 గురు తగ్గి, గౌరవం పెరుగుతుంది.మరియు ఆదాయం 2 కనుక, ధన రాబడి పెరుగుతుంది. గురు బలం లేదు.గురు కృప కావాలి. ఈ మాస మంతా క్రింది మంత్రం ప్రతి రోజు ఉదయం, సాయంత్రం 108 సార్లు జపించండి.

**మంత్రం: " ఓం నమః శివాయ, నమః "**

## 7. తులా రాశి

**(చిత్త 3,4 పాదాలు , స్వాతి 1,2,3,4; విశాఖ 1,2,3)**

**జూలై:** ఆరోగ్య విషయంలో తులా రాశి జాగ్రత్త వహించాలి.ధనం పుష్కలంగా చేతి నిండుకు వచ్చినా,మొత్తం ఖర్చు అయిపోతుంది. గౌరవించేవారు 7 మంది, అలాగే అవమానించే వారు 7 మంది. అది తులా రాశికి జరుగుతున్నది. ఆరోగ్యం ముందు ముందుకు, బాగుండాలంటే,రుద్రాభిషేకాలు, శ్రావణ మాసమంతా చేసుకుంటే మంచిది. అన్ని దోషాలు తొలగి పోతాయి.ప్రతి దినం శివాష్టోత్తరం చదవాలి. శివ పూజ సకల దోషాలు నశింపచేయును. రుద్రాభిషేకాలు వీరికి, శాంతి నిస్తాయి. ఒక బ్యాలెన్స్ పట్టుకున్నప్పుడు తుల ఎప్పుదూ సమంగా ఉండదు. అట్లే, ఈ రాశిలో , చికాకుల్ని అధిగమించుటకు, హనుమాన్ చాలీసా, హనుమకి ఆకు పూజ తప్పక చేయాలి.

**ఆగస్ట్:** విహార యాత్రలుంటాయి. అందరితో స్నేహంగా ఉంటూ, వ్యాపారాలు అభివృద్ధి చేస్తారు. ఈ నెలలో ఆర్థికంగా చాలా బాగుంటుంది. గృహంలో ధనం ఖర్చు చేసి మంచి మార్పులు చేస్తారు. ఆస్థి విషయాలలో జాగ్రత్తగా వ్యవహరించండి. ఈ క్రింది మంత్రాన్ని ప్రతి రోజూ ఉదయం 108 సార్లు జపించాలి.

**మంత్రం: " ఓం హం హనుమతయే నమః"**

## 8. వృశ్చిక రాశి

**(విశాఖ 4 వ పాదం; అనురాధ 1,2,3,4; జ్యేష్ట 1,2,3,4)**

**జూలై:** దనాదాయం 5% అయితే, అంతా ఖర్చయిపోతుంది. గౌరవించేవారు 3 గ్గురు. ఇతరుల మాటలు నమ్మి నూతన కార్యాలు చేపట్టవద్దు. దైవ బలం కావాలి.దుర్గా దేవి, శక్తి కోసం, ధనం కోసం, బలం కోసం పూజించాలి. మీ పిల్లల కోసం రుద్రాభిషేకాలు చేయించాలి. అవమానాలు ఎక్కువున్నవి. మౌనం వహించండి.ఎక్కువ మాట్లాడకండి.

**ఆగస్ట్:** సోదరులతో విభేదాలు రావచ్చు. బాధ్యతలు ఎక్కువవుతాయి. ధనాదాయాని మార్గాలు వెతుకుతారు. లేదా, శ్రావణ మాసంలో సోమ, మంగళ, శుక్ర వారాలు,శ్రీ మహాలక్ష్మి పూజ వలన మేలు కలుగుతుంది.మీరు ఆదాయ మార్గాలు ఎన్ని వెతికినా, శ్రీ మహా లక్ష్మి దేవి దయ కోసం, దేవిని పూజించాలి. మొత్తం మార్పు వస్తుంది. శ్రావణ మాసమంతా నిష్టతో శ్రీ మహా లక్ష్మి పూజ, హోమం చేసుకోవాలి. దీని వలన కష్టాల సాగరం నుండి బయటకు వస్తారు. ఈ క్రింది మంత్రాన్ని ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం 108 సార్లు జపించాలి.

**మంత్రం: " ఓం దుర్గా దేవ్యై నమః"**

## 9. ధనూ రాశి

(మూలా 1,2,3,4; పూర్వాషాడ, 1,2,3,4; ఉత్తరాషాడ 1 వ పాదం)

జూలై: ఈ రాశికి ఆదాయం 8 అయితే, ఖర్చు 11 ఉన్నది. అందువలన, నిరంతరం ధనం కోసం కష్టం ఉంటుంది.జీవితంలో నిరంతరం కష్టాల పోరాటం నుండి ఒడ్డుకు (shore)వచ్చేందుకు, వల్ల నువ్వుల లడ్డు దానం చేయండి.దాసాని పూలతో గణేశు విష్ణు జపించాలి. శాంతం అలవర్చుకోవాలి.

ఆగస్ట్: ఆర్ధిక పరిస్థితులు మెరుగు పడుటకు, జప, హోమాలు చేసుకోవాలి. అనుకోని ప్రయాణాలుంటాయి. మీకు గొప్ప పనులు చేయటంలో ఆసక్తి నిండుగా ఉంటుంది. దీర్ఘ కాలంగా తొలగని సమస్యలు తొలగుటకు, రుద్రాభిషేకాలు, 40 రో ||, ప్రతి రోజూ ఉ, సా, 2 పూటలా చేసిన చాలా శాంతి కలుగును.పౌర్ణమికి చండీ హోమం, మీ పేరు మీద చేసినచో, కష్టాల బలం తగ్గును. ఈ క్రింది మంత్రాన్ని ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం 108 సార్లు జపించాలి.

**మంత్రం: " ఓం శ్రీం మహా లక్ష్మీం శరణం"**

## 10. మకర రాశి

(ఉత్తరాషాడ: 2,3,4; శ్రవణం 1,2,3,4; ధనిష్ఠ 1,2 పాదాలు)

జూలై: మకర రాశి కి ఈ సం|| గ్రహ స్తితి ని బట్టి గౌరవం 2, తిరస్కారం 6 ఉన్నది. కనుక, అవమానాలు, బాధలు దిగమింగి మౌనం వహించండి. అవమానం చే వారిని గురించి ఎమీ మాట్లాడకండి. టైం ఎప్పుడు ఇలాగ ఉండదు. మానసిక ఒత్తిడికి 1kg నల్ల నువ్వులు, మినుములు 1 kg దానం చేయండి. రుద్రాభిషేకం, ప్రతి నిత్యం చేసుకోండి. ఏలి నాటి శని ప్రభావం పని చేయదు. అవమాన బాధలు, అందరూ తిరస్కరించి ఒంటరిగా బాధపడే మకర రాశి వారికి శివారాధన ముఖ్యం.

ఆగస్ట్: ఈ నెల సమస్యలు మిమ్మల్ని సతమతం చేస్తాయి. తుఫానులో నావ లాగా షేక్ అయిపోయే పరిస్థితుల్ని అధిగమించేందుకు, పౌర్ణమి కి శ్రీ చండీ హోమం చేసుకోండి. అనారోగ్యం, ఆర్ధిక భాధలు మిమ్ము క్రుంగ దీస్తాయి. స్థాన చలన సూచనలున్నవి. మనో ధైర్యం తో ముందుకు సాగండి. ఈ నెలలో మీరు యితరులకు అనేక ఉపకారాలు చేసి పేరు ప్రతిష్టలు, పొందుతారు. ధన లాభం కోసం శివాభిషేకాలు చేస్తే, సకల దోషాలు తొలగి ఇప్పటి ఆర్ధిక పరిస్థితి మెరుగవుతుంది. ఈమాస మంతా క్రింది మంత్రాన్ని ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం 108 సార్లు జపించాలి.

**మంత్రం: " ఓం నమో నారసింహాయ నమః"**

## 11. కుంభ రాశి

(ధనిష్ఠ 3,4; శతభిష 1,2,3,4; పూర్వా భాద్రా 1,2,3,4)

జూలై: ప్రయాణాల వల్ల,అకాల భోజనాల వల్ల, ఆకలి మందగిస్తుంది.మీ వృత్తిలో చాలా జాగ్రత్తగా ఉండాలి. సకల ప్రయత్నాలకు విపరీతంగా ఆతంకాలున్నవి. 5 మంది గౌరావిస్తే, మిమ్ము 6 మంది తిరస్కరిస్తూ అవమానం చేస్తుంటారు. ప్రతి ఆదివారం 1 kg మినుములు దానం చేయండి.కోటి దోషాలు తొలగించేది రుద్రాభిషేకం మీ పేరు మీద చేయించండి. లేదా మీరే స్వయంగా అభిషేకం చేసుకోండి. అన్నదానం చేయండి.ఈ నెలలో సాహస కార్యాలు తలపెట్టవద్దు.

ఆగస్ట్: శుభ కార్య సూచనలున్నవి. దైవానుగ్రహం కావాలి మీకు. అపుడే నూతన అవకాశాలు లభిస్తాయి. తప్పక శివారాధన, శ్రావణ మాస లక్ష్మీ పూజలు హోమాలు, నిష్ఠ తో చేయాలి. అపుడే ధన లాభం కలుగుతుంది. ఈమాస మంతా క్రింది మంత్రాన్ని ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం 108 సార్లు జపించాలి.

**మంత్రం: " ఓం శం శరవణ భవాయ నమః"**

## 12. మీన రాశి

(పూర్వ భాద్ర – 4 వ పాదం, ఉత్తరా భాద్ర 1,2,3,4; రేవతి 1,2,3,4 పాదాలు)

జూలై: ఈ నెల ధన వ్యయం అధికమవుతుంది. ఈశ్వర అభిషేకం వలన గతంలో వెన్నంటి ఉన్న కష్టాలు తొలగి పోతాయి.నూతన కార్యాలకు శ్రీకారం చుట్టి నూతన జీవితం సాగిస్తారు.ధన లాభం బాగా ఉంటుంది.గౌరవంగా మాట్లాడితే 6 మంది అగౌరవంగా తిరస్కరిస్తారు. గురు బలం కోసం శివారాధన చేయండి.

ఆగస్ట్: పనులన్నీ పట్టుదలతో సాగించబడి సాధిస్తారు.గృహమున శుభ కార్యాలు జరుగుతాయి. శుభ కార్య ప్రయత్నాలు నెరవేరుతాయి. ఈ నెలలో మీకు ధనాదాయం బాగుంటుంది. గ్రహ గతులు పరిశీలించిన ఈ సం|| లో సోదరులు బంధు వర్గం లో విభేదాలు ఏర్పడుతాయి. శ్రమ అధికంగా ఉంటుంది. ఆదాయానికి మించి ఖర్చులు పెడతారు.ధనాదాయం 8 ఖర్చు 11 అనగా చేతిలో ఉన్న దాని కన్నా 3 రెట్లు ఎక్కువ వృధా ఖర్చులు పెడతారు. శ్రీ మహా లక్ష్మీ ఆగ్రహానికి గురి కాకుండా ఉండెందుకు, శ్రావణ మాసంనకు ముందే 40 రోజులు శ్రీ లక్ష్మీ పూజ, 1 పూట భోజనం దీక్ష వహించాలి. శ్రీ లక్ష్మీ ఆరాదన, నిత్య పూజ, హోమం, దీక్ష, ఒంటి పూట భోజనం వహించి 40 రో|| నిత్యం శ్రీ మహా లక్ష్మీ దేవి ని సేవించి వర లక్ష్మీ వేయటం రోజున యజ్ఞం చేస్తే దేవీ కరుణ కలుగుతుంది. ఈమాస మంతా క్రింది మంత్రాన్ని ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం 108 సార్లు జపించాలి.

**మంత్రం: " ఓం సుబ్రమణ్యాయ నమః"**